క్లుప్తంగా

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

బోయినపల్లి: మండల రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60, 40 శాతం వాటాల చొప్పున వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలుచేస్తున్నట్లు ఎంఏవో ప్రణీత శనివారం తెలిపారు. రూ.15 లక్షల విలువైన బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, ట్రాక్టర్‌తో నడిచే పరికరాలు, డిస్క్ హారో, నాగళ్లు, రోటవేటర్లు, విత్తనాలు వేసే యంత్రం, పవర్ వీడర్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, గడ్డి చుట్టలు చుట్టే యంత్రాలు రాయితీపై ఉన్నట్లు తెలిపారు. పథకంలో సన్న చిన్న కారు, మహిళా ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం, మిగతా రైతులకు 40 శాతం రాయితీ ఉంటుందన్నారు. కనీసం ఎకరం భూమి ఉండడంతో పాటు, భూసార పరీక్ష పత్రం కలిగి ఉండాలన్నారు. ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్, ట్రాక్టర్ పరికరాల కోసం ఆర్సీ, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈనెల18 నుంచి 25 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ఎంఏవో ప్రణీత పేర్కొన్నారు.

తంగళ్లపల్లి: ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందిస్తోందని ఆసక్తిగల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.సంజీవ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. వ్యవసాయ పరికరాలు బ్యాటరీ స్ప్రేయర్, రొటవేటర్, కల్టివేటర్, బ్రష్ కట్టర్, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ అందించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులు, 5 ఎకరాల్లోపు ఉన్న చిన్న, సూక్ష్మ రైతులకు 50శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఈనెల 23లోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలనిని కోరారు.

కాలువ పరిశీలన



గంభీరావుపేట: మండలంలోని గోరింటాలలో ఎర్రకుంట కాలువను తహసీల్దార్ మారుతిరెడ్డి శనివారం పరిశీలించారు. కాలువ పరిస్థితి, నీటి ప్రవాహం తదితర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, ఆర్ఐ ప్రశాంత్, నాయకులు తిరుపతి, రాంచంద్రారెడ్డి, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

వాజ్‌పేయికి నివాళి



చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

వేములవాడ: దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటం వద్ద శనివారం నివాళి అర్పించారు. ఇక్కడ టౌన్ ప్రెసిడెంట్ రాపెల్లి శ్రీధర్, రేగుల మల్లికార్జున్, వాసు మల్లేశం, బచ్చు వంశీ, రేగుల శ్రీకాంత్, బిల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలకేంద్రంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతిని శనివారం మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇక్కడ మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహచారి, మహేందర్, గంగిపల్లి స్వామి కుమార్, తడక రామానుజం, రజినికాంత్, చింతలకోటి తిరుపతి, నర్సయ్య తదితరులు ఉన్నారు.

కూలిన ఇల్లు.. తప్పిన ప్రమాదం



తిప్పాపూర్‌లో కూలిన ఇల్లు

ఇల్లంతకుంట: మండలంలోని తిప్పాపూర్‌లో బెజ్జంకి బాబుకు చెందిన ఇల్లు వర్షానికి శనివారం ఉదయం కూలిపోయింది. బాబు కుటుంబ సభ్యులతో ఇంట్లో నిద్రిస్తుండగా కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఏమి కాకపోవడంతో ప్రమాదం తప్పింది. ఎంపీడీవో శశికళ, ఎంపీవో శ్రీనివాస్, ఆర్ఐ సంతోష్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రటరీ వీణారాణి పరిశీలించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పాఠశాలలో వసతి కల్పించారు. 25 కిలోల బియ్యం సిలిండర్ అందించినట్లు ఎంపీడీవో శశికళ తెలిపారు.



గంభీరావుపేట: కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



వేములవాడ : సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు



సిరిసిల్ల క్రైం : సిరిసిల్లలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

ఘనంగా కృష్ణాష్టమి

శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. యువకులు ఉట్టి కొట్టే వేడుకల్లో పాల్గొనగా చిన్నారులు, శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పలు ఆలయాల్లో వేడుకలు నిర్వహించారు. పలు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఉట్టి కొట్టే వేడుకలు నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. రాజన్న ఆలయంలోని వైష్ణవాలయాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. రాజన్న ఆలయ అనుబంధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. – సాక్షి నెట్‌వర్క్



వేములవాడ : అంజనీనగర్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్



సిరిసిల్లలో చిన్ని కృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు



తంగళ్లపల్లి: కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు



ముస్తాబాద్ : పోతుగల్‌లో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



రుద్రంగిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో..



ప్రమాదకరంగా రోడ్డు

ఇల్లంతకుంట: మండలం నుంచి సిరిసిల్లకు వెళ్లే ప్రధాన రోడ్డు అధ్వానంగా మారింది. ఇల్లంతకుంట అనంతారం గ్రామాల మధ్య ఉన్న బిక్కవాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించారు. పనులు అసంపూర్తిగా చేశారు. ఇటీవలే పూర్తిస్థాయిలో పనులు చేసేందుకు రూ.44 లక్షలు మంజూరు చేసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పనులను ప్రారంభించారు. అయినా పనులు చేయడం లేదు. ఇటీవల వర్షాలకు బ్రిడ్జి వద్ద రోడ్డు కోతకు గురవుతోంది. దీంతో ప్రయాణికులు భయంభయంగా రాకపోకలు సాగిస్తున్నారు. అయినా అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదు. ప్రమాదాలు జరగకుండా వెంటనే మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

బురద రోడ్డు.. తప్పని తిప్పలు



ఫాజుల్‌నగర్ నుంచి తుర్కాషినగర్ వెళ్లే రోడ్డు

- అధ్వానంగా తుర్కాషినగర్ రోడ్డు
- ఏళ్లుగా గ్రామస్తులు, రైతుల ఇబ్బంది
- మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి

వేములవాడరూరల్: ఆ గ్రామానికి వెళ్లాలంటేనే ప్రజలకు నరకప్రాయంగా మారుతోంది. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్నది కాదు. వేములవాడ రూరల్ మండలంలోని తుర్కాషినగర్ పల్లె పరిస్థితి. గతంలో ఈపల్లె ఫాజుల్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉండేది. గత ప్రభుత్వ హయాంలో నూతనంగా కొన్ని గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసింది. వేములవాడ రూరల్ మండలం నుంచి తుర్కాషినగర్‌ను గ్రామ పంచాయతీగా గత ప్రభుత్వం ప్రకటించింది. ఈ గ్రామం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగగా ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10 లక్షలు ప్రకటించింది. కానీ గ్రామానికి ఒక రూపాయి కూడా రాలేదు. గత ప్రజాప్రతినిధులు పలుసార్లు ఈ రోడ్డు విషయమై అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. ఈ గ్రామం నుంచి ఏ చిన్న పనినిమిత్తం అయినా ఫాజుల్‌నగర్‌కు రావాలి. దాదాపు 2 కిలోమీటర్ల వరకు ఈ రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉంది. ఈ గ్రామ సమీపంలో ఫాజుల్‌నగర్ ప్రాజెక్టు ప్రాంతంలో ఫాజుల్‌నగర్ గ్రామానికి చెందిన రైతుల పంటపొలాలు ఉంటాయి. ప్రతీరోజు ఈ రోడ్డు వెంటనే రైతులు వెళ్తుంటారు. రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ రోడ్డంతా బురద, గుంతలమయంగా మారింది. గ్రామస్తులు, రైతులు ఈ రోడ్డువెంట వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



ప్రతీరోజు మా పంట పొలాలకు ఈరోడ్డు వెంటే వెళ్తాం. వర్షాలకు ఈరోడ్డు గుండా వెళ్లే పరిస్థితి లేదు. పలుసార్లు రోడ్డు బాగు చేయాలని అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలి.

– రేగుల మల్లేశం, రైతు, ఫాజుల్‌నగర్

ఇబ్బంది పడుతున్నాం



రైతులు ఈ రోడ్డు వెంట వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నిసార్లు రోడ్డు బాగు చేయాలని చెప్పినప్పటికీ ఫలితం లేదు. వర్షాకాలం వచ్చిందంటే మా కష్టాలు చెప్పనక్కర్లేదు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలి.

– ఐతరవేని బాలయ్య, రైతు, ఫాజుల్‌నగర్

వంతెన నిర్మాణమెప్పుడో ?

- వర్షాకాలంలో గూడెం, తాళ్లపల్లి అంపు ఒర్రెపై నిలుస్తున్న రాకపోకలు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు



గూడెం, తాళ్లపల్లి గ్రామాల మధ్య అంపు ఒర్రె

ఇల్లంతకుంట: మండలంలోని తాళ్లపల్లి, బెజ్జంకి మండలంలోని గూడెం, గ్రామాల మధ్య ఉన్న ఒర్రెపై వంతెన లేకపోవడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు వరదనీరు ఉధృతిగా ప్రవహిస్తోంది. దీంతో రెండు మండలాలకు ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. తాళ్లపల్లి పక్కన ఉన్న ఈ ఒర్రె అవతలివైపు గాలిపెల్లి, తాళ్లపల్లి, రైతుల వ్యవసాయ పొలాలు, పౌల్ట్రీఫాంలు కూడా ఉన్నాయి. వర్షాలు పడితే పత్తికుంటపల్లి చెరువు నీరు, తాళ్లపల్లి గ్రామంలోని పొలాల నీరంతా ఈ ఒర్రెపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో వాగు దాటడం ఇబ్బందిగా మారుతుందని పలువురు పేర్కొంటున్నారు. రెండేళ్ల క్రితం ఒర్రెపై సిమెంటు పైపులు వేసి రాతి కట్టడం నిర్మిస్తామని అప్పటి అధికార పార్టీ నాయకులు పైపులు తెచ్చి పెట్టి పనులు చేయలేదు. గతేడాది వర్షాకాలంలో ఓ రైతు వేసిన పైపులు కొట్టుకుపోవడంతో మళ్లీ రైతులు సిమెంట్ పైపులు వేసి జేసీబీతో మట్టి పోయించి రోడ్డు నిర్మించుకున్నారు. ఇటీవల వర్షాలకు పైపులు కొట్టుకుపోయి వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. కాలినడకన మా త్రమే వెళ్తున్నారు. మండల ప్రజలు మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లాలంటే ఇది దగ్గర రహదారి. ఈ ఒర్రె నుంచి వెళ్లాలంటే వాహనదారులు జంకుతున్నారు. నెలరోజులక్రితం వాహనం ఒర్రె వద్ద బోల్తాపడి డ్రైవర్‌కు గాయాలయ్యాయి. వంతెన నిర్మించి ఇబ్బందుల్లేకుండా చూడాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో శనివారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 4గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	03	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	10	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	01	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	08	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	05	448
పార్వతీపురం స్పెషల్	04	672
పార్వతీపురం సాధారణ	01	336

- వేములవాడ



ముస్తాబాద్‌: మండలంలోని సేవాలాల్‌తండా ప్రాథమిక పాఠశాలలో నీటి ట్యాంక్ వృథాగా ఉంటోంది. బోర్‌వెల్ నుంచి వచ్చే నీటి కోసం డైరెక్టుగా పైపు వేసుకుని నీటిని వాడుతున్నారు. నీటి ట్యాంక్‌ను మాత్రం ఉపయోగించుకోవడం లేదు. ట్యాంక్‌ను శుద్ధిచేసి వినియోగించుకుంటే పాఠశాలతోపాటు అదే ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి ఉపయోగపడుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. దాంతో పాటు అదే కాలనీలో ఉండే ప్రజలు కూడా ట్యాంక్ నీరు వినియోగించుకోవచ్చు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
లచ్చాలు, ఎంపీడీవో, సెల్ : 9989930731

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ప్రమాదపుటంచున పాఠశాల భవనం



పాఠశాల భవనం చుట్టూ మట్టి తీయడంతో ఏర్పడిన భారీ గుంత

- ధరంసోతు తండా పాఠశాల చుట్టూ భారీ గుంతలు
- పొంచి ఉన్న ప్రమాదం

ముస్తాబాద్‌: మండలంలోని ధరంసోత్ తండా ప్రాథమిక పాఠశాల భవనం ప్రమాదపు అంచున ఉంది. నాలుగు నెలల క్రితం పాఠశాల భవనం చుట్టూ ఉన్న మట్టిని జేసీబీలతో తవ్వి తరలించుకుపోయారు. దీంతో ఇక్కడ భారీ గుంత ఏర్పడింది. ప్రాథమిక పాఠశాలతోపాటు ఇక్కడ అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. 20 మంది వరకు చిన్నారులు ఉన్నారు. ప్రస్తుతం వర్షాలతో పాఠశాల భవనం అంచులు పూర్తిగా తడిసిపోయాయి. మట్టి తీయడంతో పాఠశాల గది పునాదులు పటిష్ఠంగా లేవని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మరోవైపు పిల్లలు ఆడుకుంటూ గుంతలో పడితే దానికి ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు. తండాలో ఇరవై ఏళ్లక్రితం నిర్మించిన పాఠశాలకు దాతలు 10 గుంటల స్థలం ఇచ్చారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అది నాలుగు గుంటలు కూడా లేకుండా పోయిందని, పాఠశాల పరిస్థితిపై అధికారులకు తెలిపినట్లు ప్రధానోపాధ్యాయుడు దేవరాజు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరిసిల్ల అర్బన్ : సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న మంగ ప్రశాంత్, తదితరులు

సిరిసిల్ల అర్బన్ : పట్టణ పరిధిలోని పెద్దూరులో 8వ వార్డుకు చెందిన పలువురికి శనివారం కాంగ్రెస్‌పార్టీ వార్డు అధ్యక్షుడు మంగ ప్రశాంత్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదన్నారు. ఇక్కడ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మంగ కిరణ్, పట్టణ ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ల తిరుపతిగౌడ్, వార్డు ఉపాధ్యక్షుడు బడుగు భరత్, వార్డు ప్రధాన కార్యదర్శి సల్లూరి సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు బాపిరెడ్డి, ముక్క శంకర్, సురేందర్, రవి, నర్సింలు, శ్రీనివాస్, బాబు, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదం జరిగే దాకా స్పందించరా?

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల తండా నుంచి మాచరెడ్డి మండలంలోని సోమరిపేట గ్రామానికి వెళ్లే బ్రిడ్జి వద్ద చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. ఈ విషయాన్ని పలుసార్లు గిరిజన రైతులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ప్రమాదం జరిగితేనే గాని స్పందించరా అని ప్రశ్నిస్తున్నా రు. ఇప్పటికైనా ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి లూజువైర్లను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రత్యేక పూజలు

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లిలోని ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ కృష్ణుడికి అర్చకుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తి భజన పాటలతో మార్మోగింది.